క్లుప్తంగా

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ



ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, పద్మావతి దంపతులు

పాల్వంచ: పట్టణంలోని పాత పాల్వంచలోని భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, పద్మావతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వనమా రాఘవేందర్‌రావు, వనమా రామకృష్ణ, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ముత్యాల వీరభద్రం, మధు చంద్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్లు ఆవిష్కరణ



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న హరిప్రియ

ఇల్లెందు: సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్లను ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఆవిష్కరించారు. గురువారం ఇల్లెందులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా అట్టడుగు వర్గాలకు ఫలాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు అంతోటి నాగేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక చేయూత



నగదు అందజేస్తున్న దాతలు

జూలూరుపాడు: గుండెపుడి గ్రామ పంచాయతీ గుమస్తా సూరోజు వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వెంకటేశ్వర్లు కుటుంబానికి వెంగన్నపాలెం గ్రామానికి చెందిన సాయిల లక్ష్మణరావు రూ.5 వేలు, గుండెపుడికి చెందిన సగుర్తి నరసింహారావు రూ.10 వేలు గురువారం ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోత్ నరసింహారావు, గ్రామస్తులు కల్యాణపు నరేష్, కంచర్ల హరీష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిని తల్లిదండ్రులకు అప్పగింత

పాల్వంచరూరల్: మూడు రోజుల క్రితం గురుకుల కళాశాల నుంచి పారిపోయిన విద్యార్థిని సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో దొరికింది. వివరాలు.. పాల్వంచలోని ఇందిరానగర్ కాలనీలోని భద్రాచలం సాంఘిక సంక్షేమ బాలికల కళాశాలలో పదో తరగతి చదువుతున్న కరకగూడెం మండలం రేగళ్ల గ్రామానికి చెందిన శ్రీవిద్య సోమవారం తెల్లవారుజామున కళాశాల గోడ దూకి పారిపోయింది. కళాశాల సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. గాలింపు చర్యలు చేపట్టిన క్రమంలో బుధవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో రైల్వేపోలీసుల ఆధీనంలో ఉన్న శ్రీవిద్యను గురువారం పాల్వంచ పోలీసుస్టేషన్‌కు తీసుకొచ్చారు. ఎస్‌ఐ నరేష్ విద్యార్థినిని తండ్రి సమ్మయ్యకు అప్పగించినట్లు ప్రిన్సిపాల్ స్వరూపరాణి తెలిపారు.

రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానం



రిటైర్డ్ ఉద్యోగులను సన్మానిస్తున్న దృశ్యం

చుంచుపల్లి: ఆజాదీ కా అమృత మహోత్సవ్ వేడుకల్లో భాగంగా గురువారం విద్యానగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు రిటైర్డ్ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ మీడియా సెల్ కోఆర్డినేటర్ కేవీ రంగాకిరణ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగులకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం చుంచుపల్లి మండల ప్రెసిడెంట్ అంకం పాపయ్య, సెక్రెటరీ కోటేశ్వరరావు, అసోసియేషన్ ప్రెసిడెంట్ శేషగిరిరావు, శివరాంజీ, వివేకవర్ధిని కాలేజ్ అధినేత ఎంవీ చౌదరి, పాండురంగాచారి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని గౌరవిస్తూ..

దేశ ఉన్నతికి పాటుపడదాం..

భారత 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవర్గాల్లో ఘనంగా జరుపుకున్నారు. విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పలువురు మాట్లాడుతూ.. అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగం ఫలితంగా నేడు వెనుకబడిన వర్గాలవారు చట్టసభలు, రాజకీయాలు, ఉద్యోగాల్లో ఉన్నతస్థాయికి చేరగలుగుతున్నారని పేర్కొన్నారు. దేశ ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో సమానత్వం లభించేలా అంబేడ్కర్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ భారతదేశ ఉన్నతికి పాటుపడదామని పిలుపునిచ్చారు. – సాక్షి నెట్‌వర్క్



కొత్తగూడెంఅర్బన్: మున్సిపల్ కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో మాట్లాడుతున్న కమిషనర్ రఘు



చుంచుపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో..



పీఏసీఎస్ కార్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకలు



సుజాతనగర్: తహసీల్దార్ కార్యాలయంలో...



కొత్తగూడెంటౌన్: వన్‌టౌన్‌లో సీఐ, పోలీసులు



సింగరేణి(కొత్తగూడెం): మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



రామవరం టీబీజీకేఎస్ కార్యాలయంలో..



సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..





పాల్వంచరూరల్: పెద్దమ్మ గుడి ఈఓ కార్యాలయంలో.., తోగ్గూడెం గ్రామంలో..



కొత్తగూడెంరూరల్: జీఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంబేడ్కర్, గాంధీకి నివాళి



టేకులపల్లి తహసీల్దార్ కార్యాలయంలో..



ఇల్లెందు: మాంటిస్సోరి స్కూల్‌లో



జూలూరుపాడు: ప్రభుత్వాస్పత్రిలో...



జూలూరుపాడు: వినోభానగర్ వేడుకలో విద్యార్థులు, టీచర్లు



కొత్తగూడెంరూరల్: పోట్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



కొత్తగూడెంరూరల్: ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో...



ఇల్లెందురూరల్: సుభాష్‌నగర్‌లో ..



చుంచుపల్లి: పంచాయతీరాజ్‌శాఖ కార్యాలయంలో



పాల్వంచ: కేటీపీఎస్‌లో ..



పాల్వంచరూరల్: ఐసీడీఎస్ కార్యాలయంలో..



దమ్మపేట సెంటర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో...



కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం మోడల్ స్కూల్‌లో

కార్మికుల వేతనాలు చెల్లించాలి



ఎమ్మెల్యే వనమా ఇంటి ఎదుట ఆందోళన చేస్తున్న సీఐటీయూ నాయకులు

పాల్వంచ: గిరిజన హాస్టళ్లలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పాత పాల్వంచలోని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఇంటి ఎదుట బైటాయించి ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే వనమాకు వినతిపత్రం అందించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కె.బ్రహ్మచారి మాట్లాడుతూ.. పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు 39 నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. వేతనాలను ప్రభుత్వం తొక్కిపట్టడం వల్ల కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో అల్లాడిపోతున్నారని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ.. ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావుకు సమస్యపై లేఖ రాస్తానని హామీ ఇచ్చారన్నారు.

కార్యక్రమంలో మర్లపాటి రేణుక, హాస్టల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.హీరాలాల్, లక్ష్మి, దర్మమ్మ, శ్రీను, భద్రమ్మ, నాగమణి, రాములు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



నిరసన తెలుపుతున్న రైతు సంఘాల నేతలు

ఇల్లెందు: ఢిల్లీ రైతులకు మోదీ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని, రైతు చట్టాలను రద్దు చేయాలని, పంటలకు గిట్టుబాటు ధరను కల్పించాలని రైతు సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. గురువారం ఇల్లెందులో వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారు. కొత్త బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో రైతుసంఘాల నాయకులు ఏపూరి బ్రహ్మం, చంద్ర అరుణ, తుపాకుల నాగేశ్వరరావు, మోకాళ్ల రమేష్, తాళ్లూరి కృష్ణ మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం రైతు ఉద్యమం ఫలితంగా చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చిందని, తర్వాత అనేకసార్లు పార్లమెంటు సమావేశాలు జరిగినా చట్టాల రద్దు ప్రస్తావన తీసుకరాకపోవటం బీజేపీ ప్రభుత్వ కుట్ర బట్టబయలు అయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతు చట్టాలను రద్దు చేయకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, అన్ని రకాల పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ఎరువుల ధరలను తగ్గించాలని, మార్కెట్ సదుపాయం కల్పించాలని, నూతన విద్యుత్ చట్టం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు, వామపక్ష పార్టీల నేతలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



నగదు అందజేస్తున్న నాయకులు

జూలూరుపాడు: గుండెపుడి గ్రామానికి చెందిన మునగాల సాయికిరణ్ బ్రెయిన్ సర్జరీ కోసం జూలూరుపాడు మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు గురువారం రూ.80 వేల ఆర్థిక సాయం అందజేశారు. సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సేకరించిన విరాళాలను సాయికిరణ్, తల్లిదండ్రులకు ఆ సంఘం మండల అధ్యక్షుడు పెండ్యాల ప్రసాద్‌రావు అందజేశారు. కార్యక్రమంలో తొండెపు సుబ్బారావు, ఉడత పూర్ణచందర్‌రావు, కొడుమూరి భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ఎమ్మెల్యే హరిప్రియ పర్యటన

టేకులపల్లి: ఇల్లెందు ఎమ్మెల్యే బాణోతు హరిప్రియ గురువారం మండలంలో పర్యటించారు. పెట్రాంచెలక స్టేజీ గ్రామంలో లిఖిత హాసిని – యోక్షితల ఓణీల వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. లచ్చగూడెంలో జరిగిన శిరీషా, వెంకటేశ్వర్లు వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. లచ్చగూడెంలో అనారోగ్యంతో బాధపడుతున్న పాయం చుక్కమ్మను పరామర్శించారు. దొడ్డ కృష్ణ బాబు కృష్ణవేణిల కుమారుడు ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని ఓదార్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొమ్మెర వరప్రసాద్, బాణోతు రామనాయక్, కిషన్ నాయక్, చీమల సత్యనారాయణ, బర్మావత్ శివకృష్ణ, బాణోతు రవి, గుగులోత్ కృష్ణ, కాలె ప్రసాదరావు, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివపార్వతుల విగ్రహ ప్రతిష్ఠ

ఇల్లెందురూరల్: చల్లసముద్రం గ్రామపంచాయతీ ఆంజనేయపురం గ్రామంలో కోదండరామ సహిత ప్రసన్న ఆంజనేయస్వామి దేవస్థానంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శివపార్వతుల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని వేదపండితులు గురువారం ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా గ్రామస్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఆలయంలో శివపార్వతులతోపాటు నంది, సుబ్రహ్మణ్యస్వామి, విగ్రహాలకు జీవయంత్ర విగ్రహ ప్రతిష్ఠ పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు శివరామకృష్ణ, సంతోష్‌శర్మ పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు సంజీవ్ నాయక్ వేర్వేరుగా హాజరయ్యారు. వారికి వేదపండితులు పూర్ణకుంభంతో ఆలయంలోకి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

లక్ష్మీనృసింహ స్వామి కల్యాణం..



పాల్వంచ: కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

పాల్వంచ: పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో గురువారం సాయంత్రం శ్రీ లక్ష్మీనృసింహ స్వామి కల్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. శ్రీ నృసింహ సేవా వాహిని పాల్వంచ శాఖ ఆధ్వర్యంలో వేద పండితులు సమక్షంలో శ్రీ సుదర్శన లక్ష్మీనృసింహ హోమం, ఆయుష్య హోమం, సరస్వతి హోమం నిర్వహించారు. అనంతరం స్వామి కల్యాణ మహోత్సవాన్ని వైభంగా జరిపారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

కమ్ముకున్న మంచు దుప్పటి



కొత్తగూడెం బైపాస్ రోడ్డుపై లైట్లు వేసుకుని వెళ్తున్న వాహనాలు

జిల్లా కేంద్రం కొత్తగూడెం, చుంచుపల్లి ప్రాంతాల్లో గురువారం తెల్లవారు జామున మంచు అధికంగా కురిసింది. ఉదయం 9 గంటల వరకు భానుడు కనపడనేలేదు. రోడ్లన్నీ మంచుతో తడిసి ముద్దయ్యాయి. రహదారుల మీద వెళ్లే వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడ్డారు. ప్రధాన రహదారులపై వాహనాలు లైట్లు వేసుకునే రాకపోకలు సాగించాయి. వేకువ జామునే పొలాలకు వెళ్లే రైతులు ఇబ్బంది పడ్డారు. స్థానికులు మార్నింగ్ వాక్‌కు దూరంగా ఉన్నారు. ప్రకృతి ప్రేమికులు రోడ్ల మీదకు వచ్చి మంచు అందాలతో కొత్త అనుభూతిని ఆస్వాదించారు. – చుంచుపల్లి

చెక్కుల పంపిణీ

టేకులపల్లి: టేకులపల్లి మండలంలోని పలువురు బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ మేరకు గురువారం టేకులపల్లి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని తొమ్మిదో మైలుతండా, బేతంపూడి, సులానగర్, గంగారం, మంగలి తండా గ్రామాలకు చెందిన ఐదుగురు లబ్ధిదారులకు ఇల్లెందు ఎమ్మెల్యే బాణోతు హరిప్రియ చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బి.వరప్రసాద్, ఎంపీటీసీ బి.బాలకృష్ణ, లాల్‌సింగ్, సత్యనారాయణ, శివ, లచ్చు, రామ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో బహుమతుల ప్రదానం

కొత్తగూడెంరూరల్: జీఎస్‌ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో సెల్ఫీ విత్ రంగవల్లి కార్యక్రమంలో 3,500 పైగా ముగ్గులు వచ్చాయని, ట్రస్టు సభ్యులు విజేతలను ఎంపిక చేసి ఫోన్ చేసి సమాచారం ఇస్తారని ఆ ట్రస్టు చైర్మన్ గడల శ్రీనివాస్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి బహుమతి పది మందికి ఒక్కొక్కరికి 1 గ్రాము బంగారం, రెండవ 50 మందికి ఒక్కొక్కరికి పది గ్రాముల వెండి, వంద మందికి కన్సోలేషన్ బహుమతులు త్వరలో అందజేస్తారని పేర్కొన్నారు. ఈనెల 26 తేదీన బహుమతులు ప్రదానం చేస్తామని చెప్పామని, అనివార్య కారణాల వాయిదా వేసినట్లు తెలిపారు.

అధికారుల తీరుపై పేదల ఆగ్రహం



స్థలాన్ని చదును చేస్తున్న పేదప్రజలు

ఇల్లెందురూరల్: నిత్యం కూలీ పనులు చేసుకుంటున్నాం.. దశాబ్దాలు గడుస్తున్నా.. ఉండేందుకు ఇల్లు లేదు.. కానీ ఉన్నోళ్లు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి రెండు, మూడు ఇళ్లు నిర్మించుకుంటున్నా.. పట్టించుకోని అధికారులు.. ఎన్నో ఏళ్లుగా ఖాళీగా ఉన్న స్థలంలో ఇంటిని నిర్మించుకుంటున్న మమ్ములను అధికారులు అడ్డుకోవడం ఎంతవరకు న్యాయమని మండలంలోని బాలాజీనగర్ గ్రామపంచాయతీ సంజయ్‌నగర్ ప్రాంత పేదలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలాజీనగర్ గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ సరిహద్దు ప్రాంతం గతంలో సింగరేణి కార్మిక వాడ ఉండేది. ఈ ప్రాంతంలో ఉన్న ఖాళీ జాగాలో గతంలో బాలాజీనగర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పల్లెప్రకృతి వనం ఏర్పాటు చేశారు. ఈ స్థలం పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. ఈ స్థలాన్ని గమనించిన పేదలు గురువారం శుభ్రం చేసుకోవడం ప్రారంభించారు. హుటాహుటిన మున్సిపల్ సిబ్బంది వచ్చి వారిని అడ్డుకొని అక్కడి నుంచి పంపించారు. పేదలు, మున్సిపల్ సిబ్బంది మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. తమకు అడ్డుకుంటే కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు.

పరామర్శ

కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ తండ్రి సూర్యప్రకాష్‌రావు ఇక్కడి నాగరాజు ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎంపీ నామ నాగేశ్వరరావు శనివారం ఆస్పత్రికి వచ్చి సూర్యప్రకాష్‌రావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లగడపాటి రమేష్, ఉర్దూఘర్ చైర్మన్ అన్వర్ పాషా, తదితరులు ఉన్నారు.